www.tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
ANNIVERSARY Celebration

మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 240
పేజీలు : 3

బుధవారం
01.04.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



JOURNALISM

జర్నలిజం ఉచిత శిక్షణ

టీ మీడియా (తెలుగు మీడియా) డిజిటల్ ఆధ్వర్యంలో జర్నలిజం వృత్తి శిక్షణ తరగతులు వారం (07) రోజులు పాటు రోజుకు గంట ఖమ్మంలో నిర్వహించబడును.

MEDIA

కనీస విద్యార్హత ఇంటర్ :

ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటా 8919710365 కి వాట్సాప్ చేయగలరు.

నోట్ ఎటువంటి ఫోన్ చేయవద్దు, శిక్షణ స్థలం, తేదీ తరువాత తెలియజేస్తాము.

ఇట్లు
టీ మీడియా కుటుంబం


## బంగాల్‌లో రాజకీయ

# వారసులదే హవా




- టికెట్ల కేటాయింపులో వారికే పెద్దపీట
- వామపక్షాలు, బీజేపీ సహా అన్ని పార్టీలదీ అదే బాట

**టి మీడియా, మార్చి 31, ఢిల్లీ బ్యూరో :** మమతా బెనర్జీ నుంచి బుద్ధదేవ్ భట్టాచార్జీ వరకు, సోమేన్ మిత్రా, ప్రియా రంజన్ దాస్ మున్షీ నుంచి బిమన్ బోస్ వరకు బంగాల్‌కు చెందిన ఎందరో ప్రముఖ నేతలు విద్యార్థి రాజకీయాలు, కార్మిక పోరాటాలు, ప్రజా ఉద్యమాల ద్వారానే ఎదిగారు. కానీ ఇప్పుడీ రాష్ట్రంలోనూ రాజకీయ సంస్కృతి మారుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ సహా అన్ని పార్టీల్లోనూ వారసత్వ రాజకీయాల జాడ కనిపిస్తోంది. ఈసారి ఈ పార్టీలన్నీ ఎంతోమంది రాజకీయ వారసులకు సగౌరవంగా అసెంబ్లీ టికెట్లను ఇచ్చుకున్నాయి. పార్టీలవారీగా టికెట్లను పొందిన ప్రముఖ రాజకీయ వారసులు ఎవరు? వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించాల్సిన అనివార్య స్థితికి పార్టీలు ఎందుకు చేరాయి? స్వశక్తితో ఎదిగే కొత్త తరం నేతల పరిస్థితేంటి? ఈ కథనంలో తెలుసుకుందాం.

### గతమెంతో ఘనం : దారితప్పిన రాజకీయం

గతంలో బంగాల్ పాలిటిక్స్ యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచేవి. ఈ రాష్ట్రాన్ని వివిధ కాలాల్లో దాదాపు 25 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ పాలించింది. ఇక వామపక్ష కూటమి (లెఫ్ట్ ఫ్రంట్) వరుసగా 34 సంవత్సరాల పాటు (1977 నుంచి 2011 వరకు) పాలించింది. అప్పట్లో బంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ కానీ, వామపక్షాలు కానీ వారసత్వ రాజకీయాలను పెద్దగా ప్రోత్సహించేవి కావు. ఈ కారణం వల్లే ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని మమతా బెనర్జీ, బుద్ధదేవ్ భట్టాచార్జీ, సోమేన్ మిత్రా, ప్రియా రంజన్ దాస్ మున్షీ, బిమన్ బోస్ లాంటి నేతలకు ఎన్నికల్లో పోటీచేసే అవకాశాలు లభించాయి. కానీ ఇప్పుడు బంగాల్‌లో అన్ని పార్టీలూ ఇంటి పేరును, రాజకీయ



నేపథ్యాన్ని, ధన బలాన్ని చూసి అసెంబ్లీ టికెట్లు ఇవ్వడం మొదలుపెట్టాయి. 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీలు విడుదల చేసిన అభ్యర్థుల జాబితాల్లో ఈ విషయం స్పష్టంగా కనిపిస్తోంది. వాటిలో రాజకీయ ప్రముఖుల కుమారులు, కుమార్తెలు, సోదరులు, జీవిత భాగస్వాముల పేర్లు ఎన్నో కనిపిస్తున్నాయి.

### వారసత్వ రాజకీయాలపై పార్టీల యూటర్న్

"ఒకప్పుడు వారసత్వ రాజకీయాలను చాలా వరకు పార్టీలు విమర్శించేవి. కానీ ఇప్పుడు ఏ పార్టీ కూడా వాటిని విమర్శించే స్థితిలో లేదు. ఎందుకంటే అన్ని పార్టీలూ వారసత్వ రాజకీయాలకే పెద్దపీట వేస్తున్నాయి. రాజకీయ నేపథ్యం కలిగిన గెలుపు గుర్రాలను (అభ్యర్థులను) తప్ప మరే విషయాన్ని పార్టీలు



పెద్దగా పట్టించుకోవడం లేదు. వారసత్వ రాజకీయాలకు తాము వ్యతిరేకమని గట్టిగా చెప్పుకునే బీజేపీ, వామపక్షాలు కూడా ఇప్పుడు యూటర్న్ తీసుకున్నాయి. అందువల్లే బంగాల్ రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. ఒకప్పుడు రాష్ట్రంలోని విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజా ఉద్యమాల నుంచి నేతలు ఎదిగేవారు. ఇప్పుడు కూడా అలాంటి ప్రజా నేతలున్నా, రాజకీయ పార్టీలు వాళ్లకు ఎన్నికల్లో పోటీచేసే అవకాశాలను ఇవ్వడం లేదు" అని కోల్‌కతాకు చెందిన రాజకీయ విశ్లేషకుడు సుమన్ భట్టాచార్య తెలిపారు.

### విద్యార్థి యూనియన్లు బలహీనపడటంతో రాజకీయ శూన్యత

"ప్రత్యేకించి బంగాల్‌లోని యూనివర్సిటీల విద్యార్థి యూనియన్లు బాగా బలహీనపడ్డాయి. ఇందువల్లే రాజకీయాల్లోకి ప్రవేశించే కొత్తతరం సంఖ్య తగ్గిపోయింది. రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఏర్పడింది. ఒకప్పుడు జిల్లా స్థాయి నేత, విద్యార్థి నేత కూడా ఎమ్మెల్యే కావాలని కలలు కనేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. ఎన్నికలు డబ్బుమయం అయ్యాయి. రాజకీయ వారసత్వం కలిగిన వారికి ధన బలం ఉంటుంది. దానితో వాళ్లు పార్టీల టికెట్‌లను సాధిస్తున్నారు. ఎన్నికల్లో పోటీచేసి గెలుస్తున్నారు. పార్టీలు కూడా ఇలాంటి వాళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నాయి" అని రాజకీయ విశ్లేషకుడు సుమన్ భట్టాచార్య చెప్పారు.

### టీఎంసీ టికెట్లు పొందిన రాజకీయ వారసులు

పశ్చిమ బర్ద్వాన్ జిల్లాకు చెందిన టీఎంసీ మాజీ మంత్రి మోలోయ్ ఘటక్‌ను అసన్‌సోల్ ఉత్తర్ స్థానం నుంచి బరిలోకి దింపారు. ఆయన సోదరుడు అభిజిత్ ఘటక్, పొరుగునే ఉన్న కుల్టీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. దక్షిణ బంగాల్ పరిధిలోని బెహలా పూర్బా సిట్టింగ్ ఎమ్మెల్యే రత్న చటోపాధ్యాయకు ఈసారి బెహలా పశ్చిమ్ సీటును కేటాయించారు. ఆమె సోదరుడు సుభాషిష్ దాస్‌కు మహేష్‌తలా సీటును కేటాయించారు. మహేష్ తలా స్థానం నుంచి ఒకప్పుడు వారి తండ్రి దులాల్ దాస్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. బంగాల్‌లోని సింగూర్ నుంచి బెచారామ్ మన్నాకు, హరిపాల్ నుంచి బెచారామ్ మన్నా భార్య కరబికి టికెట్లు కేటాయించారు. "ముఖ్యమంత్రి ఆశీస్సులు, ప్రజల మద్దతుతో మేం మళ్లీ గెలుస్తాం" అని బెచారామ్ ప్రకటించారు. నాలుగుసార్లు టీఎంసి ఎంపీగా ఎన్నికైన కల్యాణ్ బెనర్జీ కుమారుడు సిర్షన్య బందోపాధ్యాయ ఉత్తర పరా అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఎంటల్లీ స్థానంలో సిట్టింగ్ ఎమ్మెల్యే స్వర్ణ కమల్ సాహాకు బదులుగా ఆయన కుమారుడు సందీపన్‌కు టీఎంసీ టికెట్ ఇచ్చింది. పానిహటి స్థానంలో టీఎంసీ సిట్టింగ్ ఎమ్మెల్యే నిర్మల్ ఘోష్‌కు బదులుగా ఆయన కుమారుడు తీర్థంకర్ ఘోష్‌కు టికెట్ ఇచ్చారు. మానిక్‌టాలాలో టీఎంసీ దివంగత మంత్రి సాధన్ పాండే కుమార్తె, సిట్టింగ్ ఎమ్మెల్యే సుప్తి పాండే శ్రేయా పాండేకు మళ్లీ టికెట్ లభించింది. టీఎంసీ ఎంపీ మమతాబాలా ఠాకూర్ కుమార్తె మధుపర్ణ ఠాకూర్ బాగ్దా అసెంబ్లీ స్థానంలో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈసారి మళ్లీ ఆమెకే టికెట్ దక్కింది. పుర్బస్థలి నార్త్

మిగతా 3లో..

## ఆస్పత్రి నుంచి సోనియాగాంధీ డిశ్చార్జ్

- సర్ గంగారామ్ ఆస్పత్రి వైద్యుల ప్రకటన



**టి మీడియా, మార్చి 31, ఢిల్లీ బ్యూరో:** కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియాగాంధీ వారంరోజుల తర్వాత ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు దిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రి వైద్యులు ఓ ప్రకటన చేశారు. ఈనెల 24న రాత్రి పదిన్నర గంటలప్రాంతంలో జ్వరంతో ఆస్పత్రిలో చేరిన సోనియా ఏడు రోజులపాటు చికిత్స పొందారు. ప్రస్తుతం సోనియా కోలుకోవడంతో డిశార్చ్ చేశారు. గత మార్చి 24 రాత్రి 10:30 గటంల సమయంలో జ్వరంతో సోనియా గాంధీ సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేరారు. వైద్యుల బృందం సమగ్ర పరీక్షలు నిర్వహించగా, ఆమెకు సిస్టమిక్ ఇన్‌ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధరించారు. అనంతరం యాంటీబయాటిక్స్‌తో చికిత్స ఇవ్వడం ప్రారంభించారు. సోనియా గాంధీ అనారోగ్యానికి వాతావరణ మార్పులు, దిల్లీ కాలుష్యం ప్రధాన కారణమని వైద్యులు వెల్లడించారు. ఛాతీలో బిగుతు, స్వల్ప శ్వాసకోశ సమస్యలతో సోనియా ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రిలో వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు.

### ఆరోగ్యం మెరుగుపడటంతో డిశ్చార్జ్

సోనియా గాంధీకి సిస్టమిక్ ఇన్‌ఫెక్షన్‌కు యాంటీబయాటిక్స్‌తో చికిత్స అందించారని ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ తెలిపారు. డాక్టర్ డీఎస్ రాణా, డాక్టర్ ఎస్? నంది, డాక్టర్ అరూప్ బాసు పర్యవేక్షణలో చికిత్స అందించినట్లు చెప్పారు. చికిత్సకు సోనియా మంచి స్పందన చూపడంతో ఆరోగ్యం మెరుగుపడిందని వైద్యులు వెల్లడించారు. దీంతో మంగళవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు పేర్కొన్నారు. మొత్తంగా, సోనియా ఆరోగ్యం స్థిరంగా ఉండటంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ తదుపరి చికిత్స కొనసాగించనున్నారు.

### అస్తమాతో బాధపడుతున్న సోనియా

సోనియా గాంధీ కొంతకాలంగా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. బ్రాంకియల్ అస్తమాతో బాధపడుతున్నారు. విదేశాలకు కూడా వెళ్లారు. దిల్లీలో కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటారు. ఈ ఏడాది జనవరిలో శ్వాసకోశ సమస్యల కారణంగా ఆమె ఆసుపత్రిలో చేరారు. అప్పట్లో కూడా కాలుష్యం పెరగడం వల్ల అస్తమా లక్షణాలు తీవ్రతరమయ్యాయి. డిశ్చార్జ్ చేసిన తర్వాత కూడా కొన్ని రోజుల పాటు తన నివాసంలో డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నారు. అంతకు ముందు, 2025 జూన్‌లో కడుపు ఇన్ఫెక్షన్ కారణంగా ఆమె కొన్ని రోజుల పాటు ఆసుపత్రిలో ఉన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఆరోగ్యం క్షీణించింది. అక్కడే శిమ్లా ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. 2022 సెప్టెంబర్‌లో ఆమె చికిత్స కోసం

### రాహుల్ గాంధీ ఆసుపత్రికి

ఆస్పత్రిలో ఉన్న సమయంలో లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, సోనియా గాంధీ వద్దకు వెళ్లారు. ఆసయమంలో కేరళ పర్యటనను రద్దు చేసుకుని ఆమె వద్దే ఉండాలని నిర్ణయించుకున్నారు. కేరళలోని ఓ సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, తల్లి ఆసుపత్రిలో ఉండటంతో తనకు ఆందోళన కలిగిందని, అందుకే పర్యటనను రద్దు చేసుకున్నానని తెలిపారు. అలాగే ఆసుపత్రిలో రాత్రంతా ప్రతి గంటకోసారి తన తల్లిని చూసుకున్న కేరళకు చెందిన నర్సు సేవలను రాహుల్ గాంధీ ప్రశంసించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.



## ప్రజారోగ్యం కోసం గ్రామసభలు, క్యాంపులు

- 5 పిల్లర్లతో 'ఏపీ హెల్త్ మేనేజ్‌మెంట్ పాలసీ
- సంజీవని ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు సమీక్ష



**టీ మీడియా ,మార్చి 31, హైదరాబాద్ బ్యూరో:** మెరుగైన ప్రజారోగ్యం కోసం అందరూ ఉద్యమంలా కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఏప్రిల్ నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వైద్యాధికారులు ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ప్రతీ నెల 4వ శనివారం 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్‌మెంట్' గ్రామసభలు, హెల్త్ క్యాంపులు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. సంజీవని ప్రాజెక్టుపై క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, సీఎస్ సాయిప్రసాద్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ పాల్గొన్నారు. ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం, నారావారిపల్లెలో సమర్ధవంతంగా అమలు అవుతోన్న ఈ ప్రాజెక్టును జూలై కల్లా రాష్ట్రమంతటా అమలయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వచ్చే ఏడాదిలోగా రాష్ట్రంలో 56.40 లక్షల మందికి వైద్య పరీక్షలు జరపాలనే లక్ష్యాన్ని అధికారులకు సీఎం నిర్దేశించారు. వైద్య పరీక్షల ఫలితాలను వాట్సప్ ద్వారా నేరుగా 48 గంటల్లో వారికి అందించాలని చెప్పారు. అయితే ఇందుకోసం 904 మొబైల్ మెడికల్ యూనిట్ అవసరం కానున్నాయని రూ.162 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు వివరించగా అందుకు సీఎం అంగీకారం తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 3.14 లక్షల మంది సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ డేటాబేస్‌లో నమోదు చేసుకున్నారని అధికారులు సీఎంకి వివరించారు. వ్యక్తిగత హెల్త్ రికార్డ్ ఎప్పటికప్పుడు అప్?డేట్? అయ్యేలా చూడాలని సీఎం అన్నారు. భవిష్యత్‌లో వైద్య ఖర్చులు తగ్గేలా సేవలు అందించగలగాలని, ప్రివెంటివ్ హెల్త్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. యోగా, న్యూట్రిషన్, మెడిటేషన్, ప్రాణాయామం వంటివి తప్పనిసరిగా అనుసరించడం వల్ల చాలా వరకు ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. సంజీవని ప్రాజెక్టు అమలవుతున్న చిత్తూరు జిల్లాలో ప్రజారోగ్యం ఏమేరకు మెరుగయ్యిందో పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు. వైద్యారోగ్య శాఖలో ఎక్కడా ఖాళీలు ఉండకూడదు: మాతృత్వ, శక్తి, నైపుణ్యం, క్షేమ, సంజీవని ఈ 5 పిల్లర్లతో త్వరలో 'ఏపీ హెల్త్ మేనేజ్?మెంట్? పాలసీ' తీసుకురావాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. త్వరలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలుపైనా సమీక్షించారు. యూనివర్సల్ హెల్త్ పాలసీలో భాగస్వామి అయ్యేందుకు పలు బీమా సంస్థలు ముందుకు వస్తున్నట్టు అధికారులు తెలిపారు. పీపీపీ విధానంలో చేపట్టదలచిన మెడికల్ కాలేజీల నిర్మాణంపై చర్చించారు. వైద్యారోగ్య శాఖలో ఎక్కడా ఖాళీలు ఉండకూడదని, రేషనలైజేషన్ ద్వారా ఖాళీలు ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఫార్మసీ నెట్వర్క్, ల్యాబొరేటరీ ఇంటిగ్రేషన్ జరగాలని అనారోగ్య సమస్యలు, అత్యవసర వైద్య పరిస్థితులు, వైద్య బృందం సూచనల మేరకు మాత్రమే గర్భిణులకు ఇకపై సిజేరియన్లు చేయాలని మిగిలిన సమయంలో నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. 20 శాతానికి మించి సిజేరియన్లు జరిగితే ఆడిటింగ్ చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘన..

- టీవీకే చీఫ్ విజయ్‌పై కేసు నమోదు



**టీ మీడియా, మార్చి 31, :** తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ చీఫ్ విజయ్‌కు ఎన్నికల సంఘం షాకిచ్చింది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు విజయ్‌పై ఈసీ కేసు నమోదు చేసింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించినందుకు పెరావల్లూర్ పోలీస్ స్టేషన్‌లో విజయ్‌పై కేసు నమోదైంది. ఒక పబ్లిక్ మీటింగ్ సందర్భంగా రూల్స్ అతిక్రమించినందుకుగాను, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయ్‌పై కేసు రిజిష్టర్ చేసినట్లు తెలుస్తోంది. తమిళనాడులో ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్రమంతా ఎన్నికల వేడి మొదలైంది. ఈ నేపథ్యంలో టీవీకే చీఫ్ విజయ్ రాష్ట్రమంతా పర్యటిస్తున్నారు. ఇటీవల ఒక బహిరంగ సభ సందర్భంగా నిబంధనల్ని ఉల్లంఘించినట్లు ఈసీ ఆరోపించింది. అధికారుల అనుమతి లేకుండా సభలో ఏకంగా 30 లౌడ్ స్పీకర్లు ఉపయోగించాడని, అలాగే 5,000 మందికి మించి ప్రజలు సభకు హాజరయ్యారని, దీనివల్ల ప్రజలకు అసౌకర్యం కలిగించారని ఆరోపిస్తూ ఈసీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే, రోడ్లు బ్లాక్ చేయడం, అంబులెన్స్‌కు దారి ఇవ్వకపోవడం, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వంటి అంశాల్ని కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో విజయ్‌పై ఐదు సెక్షన్ల కింద కేసు నమోదైంది. విజయ్‌తోపాటు సభకు హాజరైన దాదాపు 5,000 మంది పార్టీ కార్యకర్తల్ని కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చినట్లు సమాచారం. దీనిపై తదుపరి చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ఇక, విజయ్ ఇప్పటికే తన ఆస్తులకు సంబంధించిన అఫిడవిట్ సమర్పించారు. తనకు రూ.603 కోట్ల స్థిర, చర ఆస్తులున్నట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో విజయ్ పార్టీ టీవీకే ఒంటరిగానే పోటీ చేస్తోంది. అన్ని స్థానాలకు ఆయన అభ్యర్థుల్ని ప్రకటించారు. తమిళనాడులోనే కాకుండా, పుదుచ్చేరికి కూడా అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. టీవీకే పార్టీకి ఇవే తొలి ఎన్నికలు. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న ఎన్నికలు జరగబోతున్నాయి. మే 4న ఫలితాలు వెల్లడవుతాయి.

## రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు

- చేతికందిన పంట నేలపాలు

**టి మీడియా, మార్చి31, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రవ్యాప్తంగా రాత్రి కురిసిన అకాల వర్షం రైతులను నిండాముంచింది. కళ్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ఈదురుగాలులకు వరి, మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. చేతికందొచ్చిన మామిడి పంట సైతం నేల పాలయింది. ఆరుగాలం ఎండనకా వాననకా పడిన కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరయ్యిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

### రైతులను ఆగం చేసిన వర్షం

రాత్రి కురిసిన అకాల వర్షానికి అన్నదాతలు కుదేలయ్యారు. నిజామాబాద్ జిల్లాలో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం అన్నదాతను ఆగమాగం చేసింది. కళ్లాల్లో ఆరబోసిన పసుపు, ఎర్ర జొన్న, జొన్న, మొక్కజొన్న తడిసి ముద్దయ్యాయి. ధర్పల్లి, సిరికొండ మండలాలలో కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. ఈదురుగాలులకు మొక్కజొన్న, వరి పంటలు నేలకొరిగాయి. చేతికొచ్చిన మామిడికాయ పంట నేలపాలయ్యింది.

### ఈదురు గాలులతో కూడిన వర్షం

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ యార్డులో ఆరబెట్టిన మక్కలు తడిసిపోయాయి. నిర్మల్ జిల్లాలో కురిసిన అకాల వర్షానికి అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. చేతికొచ్చిన మామిడి పంట నేలపాలయ్యింది. కళ్లల్లో ఆరబెట్టిన పసుపుకొమ్ములు తడిసి ముద్దయ్యాయి. మంచిర్యాల జిల్లా దండేపల్లి, లక్షెట్టిపేట ,హాజీపూర్ మండలాలలో రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామంలో 20 ఎకరాల మొక్కజొన్న పంట నేలకొరగడంతో రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన మామిడి పంట నేలపాలు కావడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

### రైతుల ఆవేదన

నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోనీ పలు మండలాల్లో అర్ధరాత్రి ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం పడింది. దీంతో రైతన్నలనూ నిలువునా ముంచింది. చేతికొచ్చిన మొక్క జొన్న, జొన్న పంట నేలకొరగడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. గాలివాన బీభత్సానికి మొక్కజొన్న పంట నేలకొరిగింది. అక్కడక్కడ చెట్లు సైతం నేలకొరిగాయి. పెట్టుబడి కూడా వచ్చేలా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు మాట్లాడుతూ తమను ప్రభుత్వం ఆదుకోవాలని, దెబ్బతిన్న పంటకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు





# తెలంగాణలో చికెన్ షాపులు బంద్

• కమీషన్ పెంచాలని చికెన్ దుకాణదారుల డిమాండ్




**టీ మీడియా, మార్చి 31, హైదరాబాద్ బ్యూరో :** చికెన్ ప్రియులకు ఇది గుండె పగిలే వార్తే. రాష్ట్రంలో రేపటి నుంచి చికెన్ దుకాణాలు మూతపడనున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు రిటైల్? షాపులకు కమీషన్ తగ్గించాయని వెంటనే వాటిని పెంచాలని డిమాండ్ చేస్తూ అప్పటివరకు దుకాణాలు మూసివేయాలని చికెన్ షాపుల అసోసియేషన్ నిర్ణయించింది. తమకు న్యాయం చేయాలంటూ రేపు మహాధర్నాకు పిలుపునిచ్చారు. కిలో చికెన్?పై ప్రస్తుతం ఇస్తున్న మార్జిన్?ను రూ. 26ను రూ.30 వరకు పెంచాలన్నది వారి ప్రధాన డిమాండ్. దీనికోసమే రేపటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా చికెన్? షాప్?ల బంద్ చేపట్టాలని నిర్ణయించారు. హైదరాబాద్?లోని ధర్నాచౌక్?లో ఏర్పాటు చేసిన రాష్ట్ర చిల్లర దుకాణాల యజమానుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**పౌల్ట్రీ కంపెనీలు స్పందించాలి**

రోజురోజుకు పెరుగుతున్న అద్దెలు, కూలీల జీతాలు, విద్యుత్ బిల్లులు, రవాణా ఛార్జీల నిర్వహణ భారంగా పరిణమిస్తున్న నేపథ్యంలో కంపెనీలు చెల్లించే మార్జిన్ న్యాయబద్ధంగా లేదని, తమకు నష్టాలే మిగులుతున్నాయని అసోసియేషన్ ఆక్షేపించింది. రేపు ఉదయం 9 గంటల నుంచి దుకాణాలు బంద్ చేసి ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేయబోతున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, పౌల్ట్రీ కంపెనీలు స్పందించాలని తెలంగాణ రాష్ట్ర చిల్లర దుకాణాల యజమానుల సంఘం డిమాండ్? చేసింది.చికెన్? షాప్? ఓనర్స్ అసోసియేషన్స్ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ తమకు ముందుగా తమకు ప్రజలు సహకరించాలని కోరుతున్నట్లు తెలిపారు. గత 20 ఏళ్లుగా పౌల్ట్రీ కంపెనీలు రిటైల్? షాప్?లకు ఇస్తున్న మార్జిన్?లో ఇప్పుడు కోత విధించి చిన్న చిన్న దుకాణాలను లేకుండా చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆలోచనను పౌల్ట్రీ కంపెనీలు మానుకోవాలని సూచించారు. మార్జిన్?లో ఎటువంటి కోత పెట్టకూడదన్నారు.

**జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాం**

20 ఏళ్ల క్రితం, ప్రస్తుత కాలంలో చాలా మార్పులున్నాయని, గతంలో కూలీలకు 5 నుంచి 6 వేల వరకు జీతాలు ఇచ్చేవారమని ఇప్పుడు ఒక్కరికి 20 నుంచి 25 వేల వరకు చెల్లిస్తున్నామని అన్నారు. ఇలా ఒక్కో షాపులో ముగ్గురు వర్కర్లు పని చేస్తున్నారని చెప్పారు. ఇప్పుడు నష్టాలు వస్తున్న నేపథ్యంలో వాళ్లకు కూడా జీతాలు చెల్లించే పరిస్థితి లేదని వాపోయారు. ఎంత మార్జిన్ ఇస్తే వర్కౌట్? అవుతుందనే విషయం పౌల్ట్రీ కంపెనీలకు తెలుసన్నారు. కానీ కావాలనే ఈ చిన్న చిన్న దుకాణాలను లేకుండా చేయాలని చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తాము వేరే దగ్గరకు వెళ్లి బిజినెస్ పెట్టుకుని చేసే పరిస్థితి లేదని తెలంగాణ చికెన్? షాప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు అన్నారు. ప్రభుత్వం కూడా తమ ప్రభుత్వంపై దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నట్లు తెలిపారు. రేపు హైదరాబాద్?లోని ఇందిరాపార్కు వద్ద ధర్నా చేయబోతున్నట్లు ప్రకటించారు. అన్ని జిల్లాల నుంచి చికెన్? షాపు దుకాణదారులు పాల్గొంటారని తెలిపారు. శాంతియుతంగా తమ నిరసన ఉంటుందన్నారు. తమకు న్యాయమైన మార్జిన్ వచ్చే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**మార్జిన్ పెంచేవరకు పోరాటం**

తాము ఇప్పుడు కేవలం కిలో చికెన్?పై రూ.4 మార్జిన్ పెంచమని అడుగుతున్నట్లు తెలిపారు. అది కూడా వెయిట్? లాస్? పోతుందని చెప్పారు. తమలాంటి చిన్నచిన్న షాపులకు ఎటువంటి పొదుపులు ఉండవన్నారు. ఇప్పుడు పౌల్ట్రీ రంగం మొత్తం కార్పొరేట్ అయ్యిందని వాపోయారు. తమకు న్యాయమైన మార్జిన్? ఇచ్చేవరకు ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# బెంగళూరులో దారుణం

## తెలంగాణకు చెందిన దంపతుల ఆత్మహత్య





**టీ మీడియా, మార్చి 31, బెంగళూరు:** కర్నాటక రాజధాని బెంగళూరులో విషాదం జరిగింది. తెలంగాణకు చెందిన యువ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ముందుగా భర్త గదిలో ఆత్మహత్య చేసుకోగా, ఇది తెలిసిన భార్య వెంటనే బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని సిద్దిపేట ప్రాంతానికి చెందిన భానుచందర్ రెడ్డి (32), అతని భార్య బీబీ సాజియా సిరాజ్ (31) ఇద్దరూ కలిసి బెంగళూరులోని కోతనూర్ ఏరియాలోని ఒక అపార్ట్?మెంట్?లో ఉంటున్నారు.వీరిద్దరూ వృత్తిరీత్యా సాఫ్ట్?వేర్ ఇంజనీర్లే. వీరి పెళ్లి తొమ్మిది సంవత్సరాలు అవుతోంది. మొదట ఇద్దరూ లివ్ ఇన్ రిలేషన్?లో ఉండి, ఆ తర్వాత కొంతకాలానికి పెళ్లి చేసుకున్నారు. అయితే, పెళ్లైనప్పటి నుంచి వీరిద్దరి మధ్యా వివాదాలు తలెత్తాయి. దీంతో తరచూ గొడవపడేవారు. ఈ క్రమంలో సోమవారం భానుచందర్ రెడ్డి తన గదిలోపల తలుపు పెట్టుకుని, ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య సాజియా సిరాజ్ ఎంత పిలిచినా లోపలి నుంచి స్పందన రాలేదు. దీంతో ఆమె సెక్యూరిటీతోపాటు చుట్టుపక్కల వాళ్లను పిలిపించింది. వారు వచ్చి తలుపు బద్దలుకొట్టి చూసేసరికి భానుచందర్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది చూసి దిగ్భ్రాంతికి గురైన భార్య సాజియా వెంటనే అదే అపార్ట్?మెంట్ 17వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె అక్కడికక్కడే మరణించింది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాల్ని స్వాధీనం చేసుకున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు జరుపుతున్నారు. వీరి మృతికి వైవాహిక కలహాలతోపాటు భాను చందర్ రెడ్డి అనారోగ్యం కూడా ఒక కారణం అయ్యుండొచ్చని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. పూర్తి విచారణ అనంతరం అసలు విషయాలు తెలిసే అవకాశం ఉంది.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో

# ఆర్టీసీకి పునర్జీవం

**టీ మీడియా, మార్చి 31, వనపర్తి బ్యూరో :** మహిళా ఆర్థిక స్వావలంబనయే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఈ నేపథ్యంలో ఆర్టీసీ మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సమైక్య భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేపట్టి మహిళ ఆర్థిక అభివృద్ధికి ఎంతో ఉపయుక్తంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వనపర్తి బస్టాండ్ లో చేపట్టిన లాభాల బాటలో ఆర్టీసీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు.కేవలం రెండు సంవత్సరాలలో 290 కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేశారని, ఇందుకు సంబంధించి పదివేల కోట్ల రూపాయల ఆదాయం ఆర్టీసీకి లభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఆర్టీసీ పునర్జీవం వచ్చిందని నాడు బీఆర్ఎస్ పాలనలో దీనస్థితిలో ఉన్న ఆర్టీసీ నేడు వేలకోట్ల లాభాల బాటలో నడుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల ద్వారా నెలకు 70000 ఆదాయం వస్తుందని తద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు ఆర్టీసీ ఎంతో ఉపయోగకరంగా మారిందని ఆయన తెలిపారు.రానున్న రోజుల్లో ప్రతి పల్లె తిరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మహిళా సమైక్య ద్వారా కొనుగోలు చేసిన అద్దె బస్సులో ప్రతి మండలంలో ప్రతి గ్రామానికి తిరుగుతాయని తద్వారా గ్రామీణ ప్రజల రవాణా ఇక్కట్లు తొలగిపోవడమే కాకుండా మహిళా సంఘాలకు ఆర్థిక పరిపుష్టి చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సొంత ఇంట్లో చెల్లెలే సరిగా చూసుకోలేని సన్నాసులు తెలంగాణ మహిళ మూర్ఖులను ఏ విధంగా గౌరవిస్తారు అని ఆయన ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే మహిళలు గౌరవించబడటంతో పాటు ఆర్థిక అభివృద్ధి సాధిస్తారు అన్నారు.వనపర్తి లో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా మారుతి సు డిపో పక్కనగల మీరు వ్యాపారులను వెనక్కి జరిపించేలా ఆర్టీసీ డిఎం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.పట్టణ శివారులోని ఇదివరె ఎకరాల్లో ఆర్టీసీ డిపోను నూతనంగా నిర్మించడం జరుగుతుందని, ఆ డిపో స్థలంలో కమర్షియల్ వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసే పట్టణానికి ఎంతో లాభంగా ఉంటుందని ఆయన అన్నారు. రూ. 200 ల కోట్లతో వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ లో సిసి బెడ్ నిర్మాణానికి, అలాగే 1.20 కోట్లతో పెబ్బేరు బస్టాండ్ ఆవరణలో సీసీ బెడ్ నిర్మాణానికి నిధులు మంజూరై ఉన్నాయని వెంటనే పనులు చేపట్టే విధంగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం దేశంలోనే తెలంగాణ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని వనపర్తి మొదటి వరుసలో నిలిచేలా ప్రతి ఒక్కరం తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం ఆర్టీసీలో ప్రయాణం చేస్తూ తాము ఆర్థిక పరంగా కుటుంబానికి ఎంతగానో సహాయ సహకారం అందిస్తున్నామని పలువురు మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్, డిఆర్డిఓ ఉమాదేవి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిర, ఆర్టిసి డిఎం దేవేందర్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నోటీసులు జారీ చేసిన ఆత్మకూర్ మున్సిపాలిటీ



**టీ మీడియా, మార్చి 31 ,ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరం ఆఖరి రోజు నేపథ్యంలో ఆస్తి పన్ను బకాయిల వసూళ్లను పెంపొందించేందుకు మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది పట్టణంలోని ప్రధాన వ్యాపార కేంద్రాలు, కమర్షియల్ సముదాయాలు , అధిక బకాయిలు ఉన్న గృహాలను తనిఖీ చేశారు. దీర్ఘకాలంగా పన్నులు చెల్లించని బకాయిదారులకు తక్షణమే చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. పన్ను చెల్లింపులో విఫలమైన కొంతమంది వ్యాపార సంస్థలకు మున్సిపల్ అధికారులు హెచ్చరిక నోటీసులు జారీ చేసి, షాపులు మూసివేత (సీలింగ్) మరియు బ్యాంక్ ఖాతాల అటాచ్మెంట్ వంటి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులు ఆస్తి పన్నుల ద్వారానే సమకూరుతాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ తమ పన్నులను సమయానికి చెల్లించాలని కోరారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో గణనీయమైన స్థాయిలో పన్ను బకాయిలు వసూలు చేయబడినట్లు అధికారులు తెలిపారు. మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంపొందించేందుకు ఇటువంటి తనిఖీలు, దాడులు నిరంతరం కొనసాగుతాయని కమిషనర్ తెలిపారు.

# ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మంటలు..

• తప్పిన పెను ప్రమాదం



**టీ మీడియా, మార్చి 31, విజయవాడ :** మంగళవారం ఉదయం విజయవాడలో ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మంటలుచెలరేగడంతో, అందులో ప్రయాణిస్తున్న సుమారు 35 మంది ప్రయాణికులు తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. బస్సు బ్యాటరీ నుండి వెలువడిన నిప్పురవ్వలే ఈ అగ్నిప్రమాదానికి కారణమై ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. మంటలను గమనించిన ప్రయాణికులు బస్సు దిగిపోయారు. అయితే, ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. రావులపాలెం నుండి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. నెహ్రూ బస్టాండ్ సమీపంలోని అగ్నిమాపక కేంద్రం నుండి ఒక అగ్నిమాపక వాహనం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేసిందని అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఒక ప్రమాదంలో బస్సు మంటల్లో చిక్కుకుని 14 మంది సజీవ దహనమైన ఘటన జరిగిన వారం రోజుల్లోపే విజయవాడలో మరొక ప్రైవేటు ఏసీ బస్సులో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించడంపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# పసుపు రైతులకు మంత్రి తుమ్మల భరోసా.

• ▪ ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లింపు



**టీ మీడియా, మార్చి 31, హైదరాబాద్:** పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుభరోసా కల్పించారు. తేమకు గురైన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామని, తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని తుమ్మల పేర్కొన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్కు పసుపు భారీగా వస్తోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రైతులకు 1,500 టార్పాలిన్లు పంపిణీ కోసం బిడ్డింగ్ పూర్తి చేశామని తెలిపారు. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లించాలన్నారు. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు.

# ట్రాక్‌పై అడ్డంగా పడిన పాల ట్యాంకర్



**టీ మీడియా, మార్చి 31, నెల్లూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరులోని కొమ్మరపూడి రైల్వే జంక్షన్ సమీపంలో ట్యాంకర్ వ్యాగన్లతో వెళ్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో రైలు మార్గాలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. రైల్వే అధికారుల ప్రకారం, విజయవాడ నుంచి తిరుపతికి రైలు ప్రయాణిస్తుండగా జరిగిన ఈ ఘటనలో రెండు ట్యాంకర్ వ్యాగన్లు బోల్తా పడ్డాయి. రైలు పట్టాలు తప్పిందన్న సమాచారం అందిన వెంటనే రైల్వే అధికారులు, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు.సుమారు 200 మంది సిబ్బందిని మోహరించి, బోల్తా పడిన వ్యాగన్‌లను పునరుద్ధరించడానికి, దెబ్బతిన్న ట్రాక్‌లకు మరమ్మతులు చేయడానికి వారు ముమ్మరంగా పనిచేస్తున్నారు. ఈ ప్రమాదం కారణంగా విజయవాడ-తిరుపతి, విజయవాడ-చెన్నై, అలాగే కొమ్మరపూడి జంక్షన్-కృష్ణపట్నం మార్గాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రస్తుతం పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడానికి, సాధారణ రైలు సేవలను వీలైనంత త్వరగా పునరుద్ధరించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

# హైదరాబాద్‌లో జయలలిత ఇంటికి సీల్



**టీ మీడియా, మార్చి 31, హైదరాబాద్:** రూ. 82 లక్షల బకాయి ఉన్న ఆస్తి పన్ను కారణంగా దివంగత తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జె. జయలలితకు హైదరాబాద్‌లో ఉన్న ఒక ఇంటిని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సీల్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉండి, 8-3-1099/ఎ అనే ??ఇంటి నంబరు కలిగిన ఆ ఆస్తికి, 2017 నుండి ఆస్తి పన్ను చెల్లించలేదని అధికారులు గుర్తించిన అనంతరం సీల్ చేశారు. బకాయిలకు సంబంధించి పలు నోటీసులు జారీ చేసినప్పటికీ, ఆ ఆస్తితో సంబంధం ఉన్న వ్యక్తుల నుండి ఎటువంటి స్పందన రాలేదని మున్సిపల్ అధికారులు వెల్లడించారు. బకాయిలు చెల్లించకపోవడం కొనసాగడంతో జీహెచ్ఎంసీ అధికారులు ఆ ఇంటిని సీల్ చేశారు.

# బిజెపి వల్ల మహిళలకు రక్షణ కరువు

**మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి**




**టీ మీడియా, మార్చి 31, వనపర్తి బ్యూరో :** బిజెపి పాలిత ప్రాంతాలల్లో, బిజెపి పాలనలో దేశ మహిళలకు రక్షణ కరువైందని, బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు మహిళల పట్ల, మైనర్ బాలికల పై అత్యాచార ఘటనల్లో దోషులుగా ఉన్నారని వారిని మోదీ సర్కారు సమర్థించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబల్లి స్వర్ణక్క వారు ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపికి చెందిన 44 మంది ఎంపీలు , ఎమ్మెల్యేలు మహిళలపై అత్యాచార లైంగిక వేధింపుల కేసులో ముద్దాయిలుగా ఉన్నారని ఆమె ఆరోపించారు. అలాగే బిజెపి ప్రభుత్వంలో మహిళా మంత్రులు ఉన్నప్పటికీ కూడా దేశం మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై మౌనంగా వ్యవహరించడంపై ఆమె తప్పు పట్టారు. మోడీకి మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే దేశ మహిళలపై అత్యాచారం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బేటి పడావో బేటి బచావో మీరిచ్చిన నినాదం ఎటు పోయిందని ప్రశ్నించారు. మైనర్ బాలికలపై , మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై , వేధింపులకు గురవుతున్న మహిళలకు బిజెపి పాలనలో రక్షణ కరువైందని నిలదీశారు. న్యాయం జరిగిన మహిళలందరికీ న్యాయం చేయాల్సిందిగా వారు డిమాండ్ చేశారు .లేని పక్షంలో బాధితులకు న్యాయం జరిగే వరకూ దేశవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ తరపున మా పోరాటం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మాజీ అధ్యక్షురాలు డాక్టర్ ఏకే కమర్ రహ్మాన్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గంధం చిట్టెమ్మ పలువురు పాల్గొన్నారు.

# కల్తీ అల్లం పేస్ట్ గుట్టు రట్టు

• రూ.22 లక్షల సరుకు స్వాధీనం



**టీ మీడియా, మార్చి 31, హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా మైలార్ దేవ్ పల్లిలోకల్తీ అల్లం పేస్ట్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కాటేదాన్ పారిశ్రామికవాడలో ఎస్ఆర్ ఫుడ్ ప్రొడక్షన్ పై హెచ్ ఫాస్ట్ పోలీసులుదాడి చేశారు. అపరిశుభ్ర పరిస్థితుల్లో అల్లం పేస్ట్ తయారు చేస్తున్న ఎస్ఆర్ ఫుడ్ ప్రొడక్ట్ యజమాని, ఆబిడ్స్ నివాసి అయిన 55 ఏళ్ల హసన్ అలీ రూపాణిని పోలీసులు అరెస్ట్ చేశారు. తనిఖీ సమయంలో, నిందితుడు అపరిశుభ్ర వాతావరణంలో, ప్లాస్టిక్ డబ్బాల్లో అల్లం-వెల్లుల్లి పేస్ట్‌ను తయారుచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఉత్పత్తిలో నాసిరకం ముడి పదార్థాలు, వెల్లుల్లి తొక్కలను వినియోగించడం జరిగింది. ఇది కల్తీ జరిగినట్లు సూచిస్తోంది. అంతేకాకుండా, నిందితుడు ఎసిటిక్ ఆమ్లం, గమ్ పౌడర్ వంటి పదార్థాలను కలుపుతున్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు రూ, 22 లక్షల విలువైన 4,032 కిలోల అల్లం, వెల్లుల్లి పేస్ట్, నాణ్యత లేని 6 వేల కిలోల వెల్లుల్లి , 210 కిలోల అల్లం వెల్లుల్లి పొట్టును స్వాధీనం చేసుకున్నారు. కల్తీ రాయుళ్ల ఆట కట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త టీమ్ ను ఏర్పాటు చేస్తాయని ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.



# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

**టీ మీడియా ,మార్చి 31,పెబ్బేరు :**పెబ్బేరు క్రికెట్ విజేతలకు ట్రోఫీలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సుమిత్ర ఎల్లారెడ్డి పెబ్బేర్ మున్సిపాలిటీలోని పిజెపి క్యాంపులో ఉన్న క్రికెట్ గ్రౌండ్ లో జరిగిన ఎం పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ యువత క్రీడలతో ఆరోగ్యం దేహ దారుఢ్యం పెంపొందించుకోవచ్చని క్రీడలపై ఆసక్తి చూపడం అభినందనీయమని అన్నారు టోర్నమెంట్ లో క్రమశిక్షణతో ఆడిన క్రీడాకారులను అభినందించారు ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్లు హరి శంకర్ నాయుడు శివ ప్రసాద్ రెడ్డి పర్వీన్ షకీల్ సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి పట్టణ ఎస్ ఐ పట్టణ ప్రముఖులు క్రీడాకారులు ప్రజలు పాల్గొన్నారు



# ఇష్టపడి చదివితే ఫలితాలు ఉంటాయి

**టీ మీడియా ,మార్చి 31, ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఎం.వి.రామన్ హైస్కూల్లో సమగ్ర విద్యా విజ్ఞాన ప్రదర్శనవిద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే మా నిరంతర శ్రమలో భాగంగానే ఈ కార్యక్రమంఎం వి.రామన్ స్కూల్ డైరెక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపాల్ ఆన్సీ శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి. ఎమ్ వి రామన్ హై స్కూల్ నందు నిర్వహించిన సమగ్ర విద్య విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా ఎమ్ వి.రామన్ స్కూల్ డైరెక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ... ఆత్మకూరులో ఇంగ్లీష్ మీడియం లో స్కూల్ పెట్టాలని ఆలోచనతో స్కూలు యొక్క గొప్పతనాన్ని స్కూల్లో పాటించే విద్యా నియమాలను విద్యార్థిని విద్యార్థులకు నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం డే కం రెసిడెన్షియల్ మరియు సిబిఎస్సి సిలబస్ లను ఇంగ్లీష్ మీడియం లో బోధించి విద్యార్థులు ఉన్నత స్థానాలను చేరుకునే విధంగా గొప్పగా పాఠాలను బోధించే స్కూల్ గా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ఎం.వి.రామన్ ప్రథమ స్థానంలో నిలిచింది అని చెప్పారు. అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... ఏకాగ్రతతో ఉండి ఒక టీచర్ బోధించే విద్యను సక్రమంగా వింటూ స్కూల్ ముగిసిన తర్వాత ఇంటి దగ్గరికి వెళ్లి చెప్పిన విద్యను రిపీట్ చేసుకుని చదివితే మంచి ఫలితాలను సాధించే విధంగా ఉంటుందని విద్యార్థులకు సూచించారు. నేను కూడా మొదటగా రాజకీయాలకు వచ్చే ముందు ఒక గ్రామ ప్రథమ పౌరుడిగా పదవిని పొంది అదే క్రమంలో రాజకీయ ప్రస్థానం చేస్తూ ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత తెలంగాణ రాష్ట్ర మంత్రిగా అవకాశం వచ్చిందని చెప్పారు. అలా మీరు కూడా మీ యొక్క చదువును ఏకాగ్రతతో చదివి గురువును మీ తల్లిదండ్రులను గౌరవిస్తే మీ చదువును మరింత రెట్టింపు చేస్తూ ఒక కలెక్టర్ గానో, ఒక ఎస్పీ గానో, సైంటిస్ట్ గాను మరొక ఉన్నతాధికారిగాను కావడానికి వీలుంటుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మి రామన్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆన్సీ శ్రీధర్, ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ నాగమణి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి.రహమతుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు, ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ పరమేష్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తులసిరాజు యాదవ్, కౌన్సిలర్లు, ఆత్మకూరు ఎమ్మార్వో జేకే.మోహన్, ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ చికెనే శశిధర్, ఆత్మకూరు ఎంపీడీవో, ఆత్మకూరు ఎంపీపీ, మరియు ఎం.వి.రామ స్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు, స్కూల్ విద్యార్థులు విద్యార్థినిలు, స్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రి ఆలయ సిబ్బంది చేతివాటం

- **బంగారాన్ని రోల్డ్ గోల్డ్‌గా మార్చే యత్నం**



**టీ మీడియా ,మార్చి 31, విజయవాడ :** ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టులేరని అంటారు. కానీ ఇక్కడ మాత్రం సీన్ రివర్స్ అయ్యింది. ఇక విషయానికి వస్తే ఇంద్రకీలాద్రిలో కనకదుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపులో సిబ్బంది చేతివాటం మరోసారి బయట పడింది. భక్తులు సమర్పించిన అసలు బంగారాన్నే నకిలీది అని చెప్పి ఆలయ సిబ్బంది దారి మళ్లించే ప్రయత్నం చేద్దామని భావించారు. రోల్డ్‌గోల్డ్ అంటూ ఆలయ అధికారులనే బురిడీ కొట్టించేందుకు పక్కా స్కెచ్ వేశారు. దుర్గగుడి బోర్డు సభ్యులకు అనుమానం వచ్చింది. తనిఖీలు చేయగా అసలు విషయం బట్టబయలు అయ్యింది. ప్రస్తుతం ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### అసలేం జరిగిందంటే..?

విజయవాడలోని ఇంద్రకీలాద్రిలో కొలువైన కనకదుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపులో సిబ్బంది చేతివాటం ప్రదర్శించారు. భక్తులు సమర్పించిన బంగారాన్ని దారి మళ్లించే ప్రయత్నం చేశారు. అసలైన బంగారాన్ని రోల్డ్ గోల్డ్‌గా మార్చేందుకు యత్నించారు. అనుమానంతో ట్రస్ట్ బోర్డు సభ్యులు తనిఖీలు చేయగా అసలు విషయం వెలుగు చూసింది.తనిఖీల్లో సిబ్బందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని: దుర్గగుడి హుండీ లెక్కింపులో అసలైన బంగారాన్ని రోల్డ్‌గోల్డ్ పేరుతో పక్కన పెడుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. హుండీ కానుకల లెక్కింపు సమయంలో సోమవారం కొన్ని బంగారు వస్తువులను రోల్డ్‌గోల్డ్ పేరుతో పక్కన పెడుతుండటాన్ని దుర్గగుడి పాలకమండలి సభ్యులు గుర్తించారు. అలా పక్కనపెట్టే సిబ్బందిని పట్టుకుని ఆ వేస్టేజ్‌ని ఎస్‌టీఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీసుల సమక్షంలో పరిశీలించారు. సుమారు లక్షల విలువైన బంగారు వస్తువులు పక్కన పెట్టినట్లు గుర్తించారు.

### లక్షల విలువైన బంగారు వస్తువులు స్వాధీనం

రూ. 1.25 లక్షల విలువైన బంగారు వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. విషయాన్ని ఆలయ ఈవో శీనానాయక్ దృష్టికి తీసుకెళ్లారు. చేతివాటం ప్రదర్శించిన ఉద్యోగులకు ఈవో మెమోలు జారీ చేశారు. దీనిపై విచారణకు ఆదేశించారు. బంగారం దారి మళ్లించే ఘటనపై ఈవో శీనానాయక్ చర్యలు తీసుకున్నారు.

### ఇప్పటివరకు 4 ఘటనలు వెలుగులోకి

ప్రస్తుత పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన తర్వాత కానుకల లెక్కింపు సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా ఇప్పటివరకు ఈ తరహాలో 4 ఘటనలు వెలుగులోకి వచ్చాయి. సీసీ కెమెరాల నిఘా, త్రిసభ కమిటీ పర్యవేక్షణ ఉన్నప్పటికీ ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం పలు అనుమానాలకు దారి తీస్తోంది.

ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకునేందుకు నిత్యం వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు హుండీల్లో కానుకల్ని సమర్పిస్తుంటారు. డబ్బులతో పాటుగా బంగారం, వెండి వంటి వస్తువుల్ని అమ్మవారికి సమర్పిస్తారు. ఈ హుండీ లెక్కింపులను ఆలయంలోనే నిర్వహిస్తుంటారు. సీసీ కెమెరాలతో పాటుగా అధికారులు పర్యవేక్షణ కూడా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆలయ సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# బంగాల్‌లో రాజకీయ వారసులదే హవా

అసెంబ్లీ టికెట్‌ను వసుంధర గోస్వామి దక్కించుకున్నారు. ఈమె రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (=స్రా), రాష్ట్ర మాజీ మంత్రి క్షితి గోస్వామి కుమార్తె. బొంగావ్ సౌత్ అసెంబ్లీ స్థానం నుంచి టీఎంసీ తరఫున రితుపర్ణ అధ్య పోటీ చేస్తున్నారు. ఈమె బొంగావ్ మున్సిపాలిటీ మాజీ కమిషనర్ శంకర్ అధ్యా కుమార్తె .

### బీజేపీ టికెట్లు పొందిన రాజకీయ వారసులు

పూర్వ మేదినీపూర్ జిల్లాలోని ఎగ్రా అసెంబ్లీ స్థానాన్ని దివ్యేందు అధికారికి బీజేపీ కేటాయించింది. ఈయన సాక్షాత్తూ బీజేపీ నేత సువేందు అధికారి తమ్ముడే. సువేందు అధికారి సైతం ఈ ఎన్నికల్లో నందిగ్రామ్, భవానీపూర్ స్థానాల్లో పోటీ చేస్తున్నారు. అంటే ఒక్క కుటుంబానికే బీజేపీ 3 అసెంబ్లీ టికెట్లు ఇచ్చుకుంది. గైఘాటా సిట్టింగ్ ఎమ్మెల్యే సుబ్రతా ఠాకూర్ ఈసారి మతువా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఈయన కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ శాంతను ఠాకూర్ సోదరుడు. పలుకుబడిగల ఠాకూర్ కుటుంబానికి చెందినవారు. ఇక బగ్దా నుంచి బీజేపీ అభ్యర్థిగా శాంతను ఠాకూర్ భార్య సోమా పోటీ చేస్తున్నారు. ఈ స్థానంలో సోమాతో స్వయంగా ఆమె వదిన మధుపర్ణ (టీఎంసీ) తలపడుతున్నారు.మాజీ ఎంపీ అర్జున్ సింగ్ కుమారుడు పవన్ సింగ్‌కు భట్‌పారా స్థానాన్ని బీజేపీ కేటాయించింది. ఇక అర్జున్ సింగ్ నోవాపారా స్థానం నుంచి పోటీ చేయనున్నారు.బారానగర్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా సజల్ ఘోష్ బరిలోకి దిగారు. ఈయన కాంగ్రెస్ మాజీ నాయకుడు ప్రదీప్ ఘోష్ కుమారుడు.

కాంగ్రెస్ టికెట్లు పొందిన రాజకీయ వారసులు

బంగాల్‌లో ఉనికిని చాటుకునేందుకు పోరాడుతున్న కాంగ్రెస్ కూడా వారసత్వ రాజకీయాలకే ప్రాధాన్యతను ఇస్తోంది.కాంగ్రెస్ దిగ్గజం ఏబీఏ ఘనీ ఖాన్ చౌదరి మేనకోడలు, మాజీ ఎంపీ మౌసమ్ నూర్ గతంలో టీఎంసీ పార్టీలో ఉండేవారు. ఆమె ఈసారి మాలతీపుర్ అసెంబ్లీ స్థానం కోసం కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. “ఇది భావోద్వేగభరితమైన క్షణం. నా సొంత ఇంటికి మళ్లీ వచ్చినట్టుగా ఉంది. మా కుటుంబాన్ని ఏకం చేసి, ఘనీ ఖాన్ చౌదరి వారసత్వాన్ని బలోపేతం చేయాలని భావిస్తున్నాను” అని మౌసమ్ నూర్ పేర్కొన్నారు.పురూలియాలోని బగ్మండి స్థానంలో కాంగ్రెస్ మాజీ ఎంపీ దేబేంద్ర మహతో కుమారుడు నేపాల్ మహతోను బరిలోకి దింపారు.

బల్లిగంజ్ స్థానంలో మాజీ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు సోమేన్ మిత్రా కుమారుడు రోహన్ మిత్రాకు టికెట్‌ను కేటాయించారు.

ఉత్తర బంగాల్‌లోని గోల్‌పోఖర్ స్థానం నుంచి అలీ ఇమ్రాన్ రామ్జ్ పోటీ చేస్తున్నారు. ఆయన మాజీ ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే మహమ్మద్ రంజాన్ అలీ కుమారుడు. సీపీఎం టికెట్లు పొందిన రాజకీయ వారసులువామపక్షాలు ఒకప్పుడు వారసత్వ రాజకీయాలను తీవ్రంగా వ్యతిరేకించేవి. కానీ ఇప్పుడవి యూటర్న్ తీసుకున్నాయి.రాజర్‌హాట్-న్యూ టౌన్ స్థానంలో మాజీ మంత్రి గౌతమ్ దేబ్ కుమారుడు సప్తర్షి దేబ్‌కు సీపీఎం టికెట్‌ను కేటాయించింది. మాజీ ఎమ్మెల్యే పద్మా నిధి ధర్ మనవరాలు దీప్సితా ధర్ నార్త్ దమ్ దమ్ స్థానం నుంచి సీపీఎం తరఫున పోటీ చేస్తున్నారు.

# చల్లపల్లి పోలీసుస్టేషన్‌లో పేలుడు

- **నలుగురు పోలీసులకు తీవ్రగాయాలు**




**టీ మీడియా, మార్చి 31, చల్లపల్లి :** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్?లో పేలుడు కలకలం రేపింది. నిల్వ ఉంచిన బాణాసంచా ఒక్కసారిగా పేలింది. ఈ ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనపై హోంమంత్రి అనిత, జిల్లా ఇంఛార్జి మంత్రి సుభాష్ స్పందించారు. బాధితులకు అండగా ఉంటామన్నారు.సీజ్? చేసిన టపాసులు, మందుగుండు సామగ్రిని చల్లపల్లి పోలీసులు బయటకు తీస్తున్న క్రమంలో పేలుడు సంభవించింది. సీఐ దుర్గాంజనేయులు, డ్రైవర్, ఇద్దరు కానిస్టేబుల్స్, మరో ఇద్దరు ఈ ప్రమాదంలో గాయపడ్డారు. చల్లపల్లి ఎస్సైకి, డ్రైవర్‌కి తీవ్ర గాయాలయ్యారు. ఇద్దరు కానిస్టేబుళ్లు కూడా గాయపడ్డారు. వీరిని వెంటనే స్థానికంగా ఉన్న ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వారికి చికిత్స కొనసాగుతోంది.దీపావళి సందర్భంగా సీజ్ చేసిన టపాసులు తరలిస్తుండగా టపాసులు ఒక్కసారిగా పోలిపోయాయి. వీటిని కోర్టుకు హాజరు పరిచే నేపథ్యంలో తీస్తున్నాం. పెద్ద శబ్దంతో పేలాయి. అక్కడే ఉన్న మాకు ప్రమాదాలు జరిగాయి. పోలీస్? స్టేషన్?లో పెద్ద శబ్దంతో టపాసులు పేలడంతో పరిసర ప్రాంతాల్లోని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఏం జరిగిందోనని చూడడానికి ప్రజలు పెద్ద ఎత్తున స్టేషన్?కు చేరుకున్నారు.' -కానిస్టేబుల్

### స్పందించిన మంత్రులు

ప్రమాదంలో ఒక కారు కూడా దగ్ధమైంది. స్టేషన్ భవనం పెచ్చులు ఊడాయి. పేలుడు తీవ్రత ఎక్కువగానే ఉండటంతో వస్తువులన్నీ చెల్లాచెదురయ్యాయి. చల్లపల్లి సీఐ కేఎస్ రావు ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో సిబ్బందిని పరామర్శించారు. పేలుడుకు గల కారణాలపై ఆరాతీస్తున్నారు. పేలుడు ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. కృష్ణా జిల్లా ఎస్పీతో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేలుడు ఘటనలో గాయాలైన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె ఆదేశించారు. చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో టపాసులు పేలిన ఘటనపై కృష్ణా జిల్లా ఇంఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో గాయపడిన పోలీసులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా జిల్లా ఎస్పీ తో ఫోన్లో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుంటున్నట్లు మంత్రి సుభాష్ తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను తక్షణమే తెలుసుకుని పూర్తి స్థాయి విచారణ జరపాలన్నారు.

### నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ స్టేషన్లలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. సీజ్ చేసిన పేలుడు పదార్థాల నిల్వలో నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించారు.



# మానవతా విలువలు నేర్పించాలి

- **బచ్ పన్ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**టీ మీడియా, మార్చి 31, వనపర్తి బ్యూరో :** విద్యాపర్తిగా పేరొంది దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం శు భసూచకమని విద్యార్థులకు విలువలతో కూడిన చదువు, సంస్కారం, తల్లిదండ్రులపై భక్తిశ్రద్ధలు ఉండేలా విద్యా బోధన చేయాలని దాంతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను రాణించేలా ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం వనపర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన “బచ్ పన్” పాఠశాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సొంత ప్రాంతం మీద ఉన్న అభిమానంతో ఎంతో కొంత సేవ చేసుకోవాలన్న దృక్పథంతో ఈ పాఠశాలను ఏర్పాటు చేసిన మీరాసీపల్లి శ్రీనివాసులు కి, ఆయన కుమారులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందిస్తుందని ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ లాంటి అనేక వాటిపై దృష్టి సారించి ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక విద్యాసంస్థలు ఉండేలా చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ మధ్యనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఒక నూతన చట్టం తీసుకువచ్చారని, తల్లిదండ్రులను సరిగా చూసుకోలేని వ్యక్తుల జీతాల నుంచి 10 నుంచి 15 వేల రూపాయలను అందజేసే విధంగా చట్టం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పలువురు నిరుద్యోగులకు అందుకు సంబంధించిన బుక్ మెటీరియల్ ను పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్. క్రాంతి గౌడ్, పాఠశాల యాజమాన్యం పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోదండరాముని బ్రహ్మోత్సవాలు

- **మోహిని అలంకారంలో జగన్మోహనుడు**



**టీ మీడియా ,మార్చి 31,వైఎస్సార్ కడప:** వైఎస్సార్ కడప జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా మొదలుపెట్టిన వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో మార్చి 26న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ 5 వరకు వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు 5వ రోజు ఉదయం మోహినీ అలంకారంలో రాములవారు జగన్మోహనాకారుడిగా దర్శనమిచ్చారు.

### మోహినీ అలంకారంలో జగన్మోహనుడు

ఒంటిమిట్ట కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు ఉదయం మోహినీ అలంకారంలో రాములవారు జగన్మోహనాకారుడిగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటలకు స్వామివారి ఊరేగింపు వైభవంగా ప్రారంభమైంది. కేరళ డ్రమ్స్, కోలాటాలు, భక్తజన బృందాలు చెక్క భజనలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకుంటున్నారు. వాహన సేవలో ఆలయ డిప్యూటీ ప్రశాంతి, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.మోహినీ అవతార వృత్తాంతం భాగవతంలో రమణీయంగా వర్ణించారు. దేవతలు, రాక్షసులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మధిస్తారు. చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుంది. దాన్ని పంచుకోవడంలో కలహం ఏర్పడుతుంది. ఆ కలహాన్ని నివారించి, దేవతలకు అమృతాన్ని పంచేందుకు శ్రీహరి మోహినీ రూపంలో కోదండరాముడు సాక్షాత్కరిస్తాడు. తనకు భక్తులు కాని వారు ఆ మాయలో ఉంటారనీ తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ ఈ మోహినీ రూపంలో రాములవారు ప్రకటిస్తారని స్థల పురాణం చెబుతోంది.

### హనుమంత వాహనంపై సీతారామలక్ష్మణులు

కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు హనుమంత వాహన సేవ నిర్వహించారు. శ్రీ సీతారామలక్ష్మణులు ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిరోహించి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కేరళ డ్రమ్స్, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు స్వామివారికి కర్పూరహారతులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన వారు హనుమంతుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హనుమంతుడుకు ఆత్మతత్వాన్ని బోధించినట్లు ప్రాచీన వాఙ్మయం ద్వారా తెలుస్తోంది. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తున్నారు. దాసభక్తికి ప్రతీకగా స్వామివారు హనుమంత వాహనంపై ఊరేగుతున్నారు. వాహన సేవలో టీటీడీ ఉన్నతాధికారులు, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




